మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# కన్నుల పండుగగా హనుమాన్ శోభాయాత్ర

- ఊరూరా హనుమాన్ జయంతి ర్యాలీలు, అన్నదానాలు
- జిల్లా కేంద్రంలో మారుమ్రోగిన హనుమాన్ నామస్మరణ
- ర్యాలీలో పాల్గొన్న ప్రజలు, ఏర్పాట్లు పరిశీలించిన డిఐజి, ఎస్‌పి



హనుమాన్ జయంతి వేడుకలో ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి ర్యాలీ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జోగులాంబ జోన్7 డిఐజీ ఎల్.ఎస్.చౌహాన్, జిల్లా ఎస్పీ డి. జానకి మహబూబ్‌నగర్ పట్టణంలోని హనుమాన్ జయంతి ర్యాలీకి సంబంధించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జోగులాంబ జోన్ 7 డీఐజీ శ్రీ ఎల్.ఎస్. చౌహాన్, జిల్లా ఎస్పీ డి. జానకీ ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ, "హనుమాన్ జయంతి ర్యాలీ ఒక పెద్ద ప్రజా సమాహార వేడుకలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనే అవకాశం ఉన్నందున, భద్రత పరంగా ఎలాంటి రాజీపడకుండా ఏర్పాట్లు చేయాలని జోన్ పరిధి నందు గల అందరూ ఎస్పీలకు సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రతి ప్రాంతాన్ని పర్యవేక్షించేలా సీసీ కెమెరాల సాయంతో నిఘా ఏర్పాటు చేశారు.అన్ని విభాగాల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకుంటు న్నామని' పేర్కొన్నారు. అలాగే, ప్రజల సహకారం అవసరం అని తెలియజేస్తూ ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో ర్యాలీ జరిగే అన్ని ప్రాంతాల్లో కూడా భద్రతా బలగాలను మోహరించినట్లు తెలిపారు. శాంతి భద్రతలకు ఎటువంటి భంగం జరుగకుండా ఉండేందుకు పోలీస్ విభాగం అప్రమత్తంగా పని చేసిందన్నారు. ఎవ్వరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ, "బందోబస్తులో మహిళా పోలీస్ సిబ్బంది, ప్రత్యేక విభాగాలు, క్యూఆర్‌టి బలగాలు, ట్రాఫిక్ పోలీసులు కలిసి సమన్వయంగా పనిచేశామన్నారు. ప్రజలు స్వేచ్ఛగా, శాంతియుతంగా ర్యాలీలో పాల్గొనగలిగేలా చక్కటి పర్యవేక్షణ ఏర్పాటు చేశామని ర్యాలీ మార్గంలో ట్రాఫిక్ డైవర్షన్, అత్యవసర టీమ్స్ కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

**ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే:** అందరిపైనా ఆంజనేయ స్వామి కృపా కటాక్షం ఉండాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు. హనుమాన్ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని అప్పన్నపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ ప్రజలంతా సుఖసంతోషాలతో ఆకాంక్షించారు.ఎంతో పురాతనమైన ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, నాయకులు గుండా మనోహర్, శివశంకర్,రామాంజనేయులు,హరిబాబు, రామకృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



శోభాయాత్రలో పాల్గొన్న పోలీస్ సిబ్బందిని సన్మానించిన దృశ్యం

# చింతల ఆంజనేయస్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ

- హనుమాన్ జయంతి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి
- సాంప్రదాయ నృత్యాలతో శోభయాత్ర నిర్వహించుకోవాలి
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని చింతల్ హనుమాన్ దేవాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ బందోబస్తు ఏర్పాటును పరిశీలించి దేవాలయంలో శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో హనుమాన్ జయంతి శోభాయాత్రలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని అందుకు పోలీసు శాఖ నుండి పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. శోభాయాత్ర సమయంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు కచ్చితంగా వాలంటీర్స్ ఏర్పాటు చేసుకుని ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ముందుగా జిల్లా పరిధిలో ఎక్కడ శోభయాత్ర ఊరేగింపు చేస్తున్నారు పోలీస్ పర్మిషన్, (సమాచారం)తో నిర్వహించుకోవాలని అందుకు తగిన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే పెద్దలు, చిన్న పిల్లల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని పెద్ద సౌండ్ వచ్చే డీజేలను అనుమతించేది లేదని లౌడ్ స్పీకర్లను, బ్యాండ్, డోలులను, సంప్రదాయ నృత్యాలు ఉపయోగించుకోవాలని ఎస్పీ సూచించారు. అలాగే సోషల్ మీడియాలో ఒక మతాన్ని కించపరుస్తూ పోస్టులు చేయరాదని ఎవరికి ఎలాంటి సమాచారం తెలిసిన వెంటనే తప్పనిసరిగా సంబంధిత లోకల్ పోలీసులకు, డయల్ 100కి సమాచారం ఇవ్వాలని వాటిని వెంటనే పరిష్కరించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.సోషల్ మీడియాలో ఒక సమాచారాన్ని షేర్ చేసేముందు జాగ్రత్తగా షేర్ చేయాలని సూచించారు. ప్రస్తుతం కొత్త టెక్నాలజీ ఉన్నందున కొంతమంది కావాలని ముఖాలను మార్చి తప్పుడు పోస్టులు సృష్టిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని అలాంటి వారిపై పూర్తిస్థాయిలో జిల్లా స్థాయిలో సోషల్ మీడియా కంప్లైంట్ సెల్ ద్వారా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి వ్యక్తుల పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. శోభయాత్రలో ఎలాంటి అలజడి సృష్టించాలని చూసిన అట్టి వ్యక్తులు ఎలాంటి వారైనా చట్ట ప్రకారం పక్కా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకు బాధ్యులుగా ఉత్సవ కమిటీ సభ్యులుఉంటారని తెలిపారు. ప్రజలంతా కులమతాలకతీతంగా తమ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని అందుకు పోలీస్ వారి పూర్తి సహకారం ఉంటుందని ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు శాఖకు పూర్తిగా సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సాయిధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, సిసిఎస్ సిఐ, రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, గోపాల్‌పేట ఎస్సై, నరేష్, వనపర్తి రూరల్ ఎస్సై, జలేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు. వివిధ మండలాల విశ్వహిందూ పరిషత్, బజరంగ్, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.



హనుమాన్ దేవాలయంలో పోలీసు యంత్రాంగం



# జనసంద్రమైన నల్లమల

- లింగమయ్యను కన్నులారా చూసేందుకు పోటెత్తున్న భక్తజనం
- ప్రతి ఏటా జరిగే జాతరకు భారీగా భక్తులు తరలివస్తారు
- తెలంగాణ అమర్‌నాథ్ యాత్రగా లింగమయ్య జాతర

**లింగాల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రముఖ జాతర కేంద్రంగా ఇక్కడ వెలిసిన లింగమయ్య స్వామిని మహిమనిత్ముడుగా గుర్తింపు ఉంది. కొరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా భక్తులు భావిస్తారు. అందుకే ప్రతి ఏటా లింగమయ్య దర్శనం కోసం భారీగా తరిలివస్తారు. లింగమయ్య స్వామి జాతరను తెలంగాణ అమర్ నాథ్ యాత్రగా పిలుస్తారు. ప్రతి ఏటా చైత్ర పౌర్ణమి ముందు రోజు నుంచి సలేశ్వరం జాతర ఉత్సవాలు జరుగుతాయి. 5రోజులు జరిగే లింగమయ్య జాతరను కేవలం 3 రోజులకే పరిమితం చేశారు. దీంతో ఒక్కసారిగా భక్తులు తరలివస్తున్నారు. ఉమ్మడిమహబూబ్ నగర్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని ఇతర జిల్లాలు చుట్టూ పక్కల తెలుగు రాష్ట్రాల నుంచి వాహనాలతో, బస్సులలో రద్దీగాతరలివస్తున్నారు.దీనితోనల్లమల అడవులువస్తున్నాం... లింగమయ్య...వస్తున్నాం.పోతున్నాం..లింగమయ్య పోతున్నాం అంటూ



సలేశ్వరం నీళ్ళను తీర్థంగా భావించి డబ్బాలో పట్టుకుంటున్న భక్తులు



లోయలో క్యూలో భక్తులు

భక్తుల కేరింతలతో లింగమయ్య నామా స్మరణతో మారుమోగింది. అచ్చంపేట నుంచి ఫరహాబాద్ మీదుగా పెరిగిన భక్త జనం హైదరాబాద్‌కు120 కిలో మీటర్లు, శ్రీశైలానికి 40 కిలో మీటర్ల దూరంలో నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేట సమీపంలోని నల్ల మల అడవుల్లో సలేశ్వరం లింగమయ్య వెలిశారు. అడవులో నుంచి 25 కిలోమీటర్లు ప్రయాణించి గుడి సమీపంలోకి చేరుకోవాల్సి ఉంటుంది. ఆ తరువాత 5కిలో మీటర్లు కాలినడకన లోయలోకి దిగి గుడి చేరుకోవాల్సి ఉంటుంది. ఇక్కడ ఈశ్వరుడు భక్తులకు లింగరూపంలో గుహలో దర్శనమిస్తాడు. సలేశ్వరం వెళ్ళే దారిలో చెంచు పెంటలు, గుడాలు, రాళ్ళు,రప్పలు దాటుకుంటూ లోయలోకి వెళ్ళాలి.ఇక్కడ జలపాతానికి సందర్శకులందరూ ముక్తులవుతారు. నింగి నుంచి నేలకుదిగుతున్న ఆకాశగంగను తలపించేలా మహోత్తర జలపాతం అది.ఈ ప్రకృతి రమణీయ ప్రదేశం ఒక్కప్పుడు సర్వేశ్వరంగా పిలువబడేది. ప్రస్తుతం సలేశ్వరంగా ప్రసిద్ధి గాంచింది. ప్రత్యేక వాహనాలు, బస్సులలో సలేశ్వరం చేరుకున్న భక్తులు 5 కిలోమీటర్ల మేరఅడవుల్లో రాళ్ళు,రప్పల మధ్య ప్రయాణం చేస్తారు .భక్తులు లోయలోని జలపాతంలో స్నానమాచరించి లింగమయ్య దర్శించుకొని వెళ్ళుతున్నారు. ఆలయ సన్నిధిలో స్థానిక చెంచులు పూజారులుగా వ్యవహరించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తు న్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయగా పోలీస్‌బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఆర్ డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో భక్తుల కోసం నీటి వసతి కల్పించారు .స్వచ్ఛందసంస్థల ఆధ్వర్యంలో అన్నదానం, తాగునీటి వసతి ఏర్పాటు చేయగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసింది. గతంలో ఈయాత్ర 5 రోజులు నిర్వహించే వారు అటవీశాఖ ఆంక్షలతో 2 ఏళ్ల నుంచి 3 రోజులకే పరిమితం చేశారు. దీనితో ఒక్కసారిగా భక్తుల రద్దీ పెరిగింది.మరోవైపు ఎండల తీవ్రతను తట్టుకోలేక కొంతమంది మధ్యలోనే వెళ్ళిపోతున్నారు. గతంలో మాదిరిగానే ఈ యాత్ర 5 రోజులు జరిగే విధంగా చూడాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.



కర్రల సహాయంతో మెట్లు దిగుతున్న భక్తులు



గుండంలో స్నానానికి దిగిన భక్తులు

# రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తులు

**ఏప్రిల్ 14లోగా దరఖాస్తులను సమర్పించాలి: మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** రాజీవ్ యువ వికాసం పథకం కింద నిరుద్యోగులైన ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీ ,ఈబీసీ యువత స్వయం ఉపాధి పొందేందుకు దరఖాస్తులను సమర్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14న చివరి తేదీగా నిర్ణయించిందని, కావున ఏప్రిల్ 14లోగా తమ దరఖాస్తులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తులను సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకం పథకం కింద వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలకు 21 నుండి 60 సంవత్సరాల వయస్సు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని,వ్యవసాయేతర పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు 21 నుండి 55 సంవత్సరాల వరకు వయస్సున్న వారు అర్హులని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో 1,50,000 వార్షిక ఆదాయం, మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో 2 లక్షల వార్షిక ఆదాయం ఉన్న వారు ఈ పథకానికి అర్హులని వెల్లడించారు. ఈపథకం కింద యూనిట్ పరిమితి 50 వేల నుండి 4లక్షల వరకు ఉందని,50 వేల యూనిట్ కు దరఖాస్తు చేసుకున్నవారికి 100% సబ్సిడీ వస్తుందని, 50వేల నుండి లక్ష రూపాయల వరకు 90%సబ్సిడీ ఉంటుందని, 1 బ్యాంకు రుణం ఉంటుందని, లక్ష 1 రూపాయి నుండి 2 లక్షల రూపాయల వరకు 80% సబ్సిడీ, 20% బ్యాంకు రుణం ఉంటుందని, రెండు లక్షల నుండి నాలుగు లక్షల రూపాయల వరకు యూనిట్లకు 70% శాతం సబ్సిడీ,30 బ్యాంకు రుణం ఉంటుందని తెలిపారు. చిన్ననీటి పారుదల పథకాలకు 100% సబ్సిడీ ఉంటుందని ,అత్యంత దుర్బల సమూహాలకులక్ష రూపాయలవరకు 90% సబ్సిడీ వస్తుందనిఆమె వెల్లడించారు.అభ్యర్థులు దరఖాస్తుతో పాటు, ఆయా యూనిట్లకు సంబంధించి ఆధార్ కార్డు ,రేషన్ కార్డు, కుల ధ్రువీకరణపత్రం, పట్టాదారు పాస్‌బుక్, సదరం ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, దుర్భల సమూహాలైతే అలాంటి దృవపత్రం జత చేయాల్సి ఉంటుందని తెలిపారు.

# రజతోత్సవ సభకు భారీగా తరలి రావాలి

- వరంగల్ మీటింగ్ పై సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



**పెబ్బేరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపాలిటీలో సహారా ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన చలో వరంగల్ మీటింగ్ పై సన్నాహక సమావేశాన్ని నిర్వహించి ప్రతి ఒక్క గ్రామం నుంచి ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొనాలని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ నాయకులు ప్రతి ఒక గ్రామం నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కాంగ్రెస్ ప్రజా పీడనను అంతమొందించేందుకు,పోరాటాల ఖిల్లా ఒరుగల్లు జిల్లానుండే సమర శంఖం పూరించనున్న గులాబీ దళపతి కేసీఆర్‌చూచన మేరకు వివిధగ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని బి.ఆర్.ఎస్‌కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అలాగే వరంగల్ సభనుఉద్దేశించి దిశానిర్దేశం చేయడానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శనివారం పెబ్బేరులో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ కార్యక్రమంలో పెబ్బేరు శ్రీరంగాపూర్ మండలాల అధ్యక్షుడు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయం సన్న బియ్యం పంపిణీ

**- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**వంగూరు, ఏప్రిల్12 ప్రభాతవార్త:** పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. శనివారం వంగూర్ మండలం కొండారెడ్డి పల్లి గ్రామంలో నాగనూలు లక్ష్మమ్మ ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యం భోజనాన్ని వారి కుటుంబ సభ్యులు ఇతర జిల్లా అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీతో ఇలాంటి పేద వారికి ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. సన్నబియ్యంతో భోజనం సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. పేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ఆహార భద్రతా కార్డు దారులకు –మిగతా4లో..



నాగనూలు లక్ష్మమ్మ ఇంట్లో భోజనం చేస్తున్న జిల్లా కలెక్టర్

# గ్రూప్ వన్‌లో ర్యాంకు సాధించిన కుమారి వీణకు సన్మానం

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** స్నేహ మిత్రమండలి సభ్యుడు నారాయణపేట ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న కండక్టర్ శ్రీనివాస్ కూతురు కుమారి వీణ గ్రూప్ వన్‌లో 118 ర్యాంకు సాధించిన సందర్భంగా స్నేహ మిత్ర మండలి సభ్యుల ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ర్యాంకు సాధించిన వీణను ఆదర్శంగా తీసుకోని విద్యారంగంలో రాణించాలన్నారు. ఢిల్లీ యూనివర్సిటీలో చదివిన వీణ ఎన్నో ఒడుదుడుకులను ఓర్చుకొని విజయాన్ని సాధించిందని తెలిపారు. వీణతో బాటు తల్లితండ్రులను సైతం సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహ మిత్ర మండలి సభ్యులు తదితరులు ఉన్నారు.

# చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

- మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

**మక్తల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** ప్రస్తుత రబీ సీజన్ లో రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ప్రతి ఒక్క రైతుకు తప్పనిసరిగా కనీస మద్దతు ధర రూ.2300లు అందజేస్తామని మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మక్తల్ మండలంలోని భూత్పూర్‌లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలు విషయంలో రైతులు ఎవరూ ఆందోళన చెందే అవసరం లేదన్నారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. తడిసిన ధాన్యం సైతం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే ప్రణాళికలు రూపొందించిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో డిఆర్డిఒ మొగులప్ప, బికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, మాజీ జడ్పిటిసి జి.లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రవికుమార్, సిసి శ్రీనివాస్, వీఓఏ శమంతకమణి, నాయకులు రఘుపతి రెడ్డి, చెన్నయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

వార్త విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో వివిధ మండలాలకు పనిచేయుటకు విలేకర్లు కావలెను.

విలేకరులు కావాల్సిన ప్రాంతాలు

వనపర్తి జిల్లా : పెద్దమందడి, కొత్తకోట, రేవల్లి, గోపాల్‌పేట, మదనాపురం

అర్హత : ఇంటర్, డిగ్రీ తెలుగు భాషపై పట్టు, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఇంటర్వ్యూ తేది:

తేది: 13.04.2025 (ఆదివారం) ఉదయం 11 గం.కు జడ్చర్ల వార్త కార్యాలయంలో ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.

సెల్: 9441615424,9866340034

# అభివృద్ధి కార్యక్రమాల పనులు వేగంగా పూర్తి చేయాలి

◆ మే నెలాఖరునాటికి పనులు పూర్తి కావాలి : నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

◆ కొండారెడ్డిపల్లిలో అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**వంగూరు, ఏప్రిల్12 ప్రభాతవార్త:** వంగూర్ మండలం కొండారెడ్డి పల్లి గ్రామంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులపై గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో రైతు కమిషన్ సభ్యులు కేవీఎన్‌రెడ్డి,సంబంధిత శాఖలఅధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశంలో శాఖల వారీగా సమీక్ష చేపడుతూ కొండారెడ్డిపల్లి రహదారి విస్తరణ పనులలో వేగం పెంచాలని అధికారులకు సూచించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన పాల శీతలీకరణ కేంద్ర భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, గ్రామంలో వీధి లైట్లకు కరెంటు స్తంభాలను సిద్ధం చేయాలని, మిషన్ భగీరథ అధికారులు వెంటనే మంచినీటి సరఫరాకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని తెలిపారు. కొండారెడ్డిపల్లి గ్రామాన్ని వంద శాతం సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని రెడ్కోఅధికారులకు ఆదేశించారు.గ్రామంలో చిల్డ్రన్ పార్క్, ఓపెన్‌జిమ్‌కు స్థలాన్నిఎంపిక చేయాలని,అన్ని ప్రభుత్వ శాఖలు పూర్తి సమన్వయంతో పని చేసి మే నెలాఖరునాటికి అభివృద్ధి పనులను పూర్తి చేయా లని సంబంధిత శాఖలఅధికారులను ఆదేశించారు.గ్రామ అభివృద్ధిలో భాగంగా తమ ఇళ్లను నష్టపోతున్నగ్రామస్తులతో మాట్లాడుతూ నష్టపోతున్న ప్రతి కుటుం బానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేటట్లు చూస్తామని, గ్రామంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతరాజీవ్ యువ వికాసంకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లాకలెక్టర్‌సూచించారు.ఈ సమీక్షాసమావేశంలో గ్రామ ప్రత్యేక అధికారి, పంచాయతీ రాజ్ ఈఈ విజయ్ కుమార్, డిపిఓ రామ్మోహన్ రావు, ఆర్అండ్ బిడి ఈ నాగలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ సుధాకర్, ఎలక్ట్రిసిటీ ఎస్ఈ పాల్ రాజ్,డిఆర్‌డి ఎపిడిచిన్న ఓబులేసు, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, డిటిడబ్ల్యూఓ అధికారి ఫిరంగి, బిసి సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఖాజా నజీమ్ ఆలీ, అఫ్సర్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్, వంగూర్ తహసిల్దార్ మురళీమోహన్, ఎంపీడీఓ బ్రహ్మచారి, గ్రామస్తులు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## శనైశ్చరస్వామికి తిలతైల అభిషేకాలు



శనైశ్చరస్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

**బిజినేపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** నంది వడ్డేమాన్ గ్రామంలోని శ్రీ నందీశ్వర శనేశ్వర దేవాలయ 25వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో శనివారం ప్రత్యేకంగా నిర్వహించిన శ్రీఉమామహేశ్వర స్వామి వ్రతం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. వ్రతంలో పాల్గొన్న భక్తులకు సకల శుభాలు సిద్ధిస్తాయని ఆలయ ప్రధాన అర్చకులు డా.గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి అన్నారు. ఆలయంలో ఉదయం మహాగణపతి పూజ,శ్రీ సార్ధ సప్తజేష్ట మాత సమేత శనేశ్వర స్వామి వారికి నువ్వుల నూనెతో ప్రత్యేక అభిషేక పూజలు, మహాన్యాస పూర్వక అష్టోత్తర సహిత అభిషేక పూజలు, అమ్మవారికి కుంకుమార్చన, బలిహరణం,పూర్ణాహుతి కార్యక్రమాలు అత్యంత వైభవంగ వేద అర్చక బృందం వేద మంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి చుట్టూ బండ్ల ప్రదర్శన, ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వి.గోపాలరావు, సభ్యులు వీరశేఖర్, పుల్లయ్య,ప్రభాకరచారి, కంచెరాజేష్, శ్రీకాంత్‌రెడ్డి,అర్చకులు గవ్వమటం శాంతి కుమార్,ఉమ్మయ్య, మల్లికార్జున్, ఆలయ సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మూర్తి, కళాపూర్తి హోమములు

**బిజినపల్లి, ఏప్రిల్12 ప్రభాతవార్త:** శ్రీ సిరిసంపదల భక్తాంజనేయస్వామివారి ఆలయ మహాసం ప్రోక్షణ, నూతన గణపతి, నవగ్రహ, దత్తాత్రేయ, నాగ ప్రతిష్ఠాపన మహోత్సవంలో శనివారం మూర్తి హోమములు, కళాపూర్తి హోమములు దంపతులచే నిర్వహించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణ మధ్య యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ఠ, వాస్తు పర్యగ్నికరణ, శయ్య, ధాన్య, పుష్పాధి వాసములు ఆరాధన సంభంధిత దేవతామూర్తులకు హోమాదులు నివేదనము నిర్వహించారు. మధ్యాహ్నం మూర్తి హోమములు, కళాపూర్తి హోమములు నివేదన తీర్ధప్రసాద వినియోగము నిర్వహించారు. రాత్రికి భజనలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ఆంజనేయ స్వాములు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో గద్వాల ఎల్ఐసి బ్రాంచ్‌కు గుర్తింపు



ముఖ్య అతిధులకు పుష్ప గుచ్ఛం అందజేస్తున్న కార్యదర్శి బంగి రంగారావు

**గద్వాల టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** భారతీయ జీవిత బీమా సంస్థ, గద్వాల్ బ్రాంచ్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది.తమ ఆర్థిక సంవత్సరం ముగిసిన సందర్భంగా హైదరాబాద్ డివిజన్ పరిధిలో ఉన్న బ్రాంచ్‌లన్నింటిలో యాన్వల్ బడ్జెట్ లోని ఏడు పిల్లర్లు సాధించి మొదటి స్థానం కైవసం చేసుకొంది. జాతీయ స్థాయిలో తొమ్మిదో స్థానంలో, సౌత్ సెంట్రల్ జోన్ స్థాయిలో ఐదవ స్థానం కైవసం చేసుకొంది. 2024-25 సంవత్సరానికి గాను 8450 పాలసీలు పూర్తి చేసి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన విషయం సీనియర్ బ్రాంచ్ మేనేజర్ జి. చండీశ్వర్ మీడియాకు తెలిపారు.ఈ విజయం వెనుక ప్రతి ఏజెంట్, ప్రతి ఉద్యోగి సహాయ సహకరాలు ఉన్నాయనివారు తెలిపారు.ఈ సందర్భంగా విజయోత్సవాలు నిర్వహించగా ఈ విజయోత్సవాలలో పాల్గొనడానికి హైదరాబాద్ డివిజన్ నుండి పి,ఐ ఆర్. మేనేజర్ జిలానీ బాషా, సేల్స్ మేనేజర్ రామచందర్ ముఖ్య అతిధులుగా హాజరై లక్ష్మి పూజతో కార్యక్రమం ప్రారంభించారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ జి. చండీశ్వర్ అతిథులను సత్కరించి సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐసిఈయు ఉద్యోగుల యూనియన్ సెక్రటరీ బి. రంగారావు అతిథులను సత్కరించి సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఆర్. మురళి కృష్ణ తమ ఏజెంట్ మిత్రులు, అభివృద్ధి అధికారులు వారి ఏజెంట్స్ ఉద్యోగ బృందం విజయోత్సవాలలో పాల్గొన్నారు.

## శ్రీరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**చిన్నచింతకుంట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** మండలంలోని చిన్న వడ్డేమాన్ గ్రామ సమీపంలో స్వయంబూగా వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ధ్వజారోహణం, రాత్రికి స్వామివారి రథోత్సవం కన్నుల పండుగగా కొనసాగింది. 13న రాత్రికి వివిధ గ్రామాల భక్త బృందం భజన కీర్తనలు, రాత్రికి నంది కోళ్ల సేవ, తెల్లవారుజామున 5 గంటలకు అగ్నిగుండం పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. 14న ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం,అమ్మవారికి కుంకుమార్చన, రాత్రికిడోలాహరణ పూజా కార్యక్రమాలు, 15న ఉదయం గణపతి రుద్ర హోమం, మధ్యాహ్నం శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం ,సాయంత్రం స్వామివారిఉత్సవ విగ్రహాల ఊరేగింపు, 16న శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ధ్వజారోహణంతో ఉత్సవాలు పరిసమాప్తి అవుతాయని దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వందలాదిగా భక్తులు తరలివచ్చి శ్రీ రామ లింగేశ్వరుని దర్శించుకుంటారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు

## విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**ఇటిక్యాల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రతి అంశంలో విద్యార్థులు సృజనాత్మక తను పెంపొందించుకోవాలని సరస్వతి టెక్నో పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. శనివారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల సరస్వతి టెక్నో పాఠశాలలో విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయ్యడలో భాగంగా ఓపెన్‌హౌస్ కార్యక్రమ నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులకు సృజనాత్మకతతో కూడిన విద్యను అందించినప్పుడే వారికి చదువు పట్ల ఆసక్తితో పాటు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యం చేరుకుని ప్రయోజకులవుతారన్నారు.అనంతరం విద్యార్థులురూపొందించిన ప్రయోగాలను తిలకించి విద్యార్థులకు మెమొంటోలు,సర్టిఫికెట్ ప్రధానం చేసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, ప్రిన్సిపాల్ నందిని కేని, అధ్యాపక బృందం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




విద్యార్థులకు సర్టిఫికెట్, మెమొంటోలను అందజేస్తున్న చైర్మన్, ప్రిన్సిపాల్

## వైభవంగా శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సం



ఆరేపల్లిలో వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**ఆత్మకూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని ఆరేపల్లి గ్రామంలో శనివారం ఘనంగా శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఆరేపల్లి గ్రామంలో వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించి తొమ్మిది సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని నిర్వహించడంతో పాటుగా మండల స్థాయిలో వృషభ రాజుల పోటీలు నిర్వహించారు. శుక్రవారం ప్రారంభమైన బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం కళ్యాణోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్ఛారణాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తల్లి రావడమే కాకుండా మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందుగా ఉదయం కలశాభిషేకం నిర్వహించి వేదపండితులు పలువురికి ఆశీర్వచనాలను అందించారు. అనంతరం మఖ్తల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు



వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి తరలివచ్చిన భక్తులు

చిట్టెం రామ్మోహన్ రెడ్డి వృషభ రాజుల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ గ్రామంలో వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని పూర్తి చేసి తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలు భక్తి భావాన్ని పెంపొందించే కొని సమాజంలో ఒకరికి తోడ్పాటుఅందించే విధంగా మెలగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ రెడ్డి తో పాటుగా రేచింతల సింగిల్ విండోఅధ్యక్షుడు లక్ష్మికాంత్‌రెడ్డి, ఆత్మకూర్ మాజీ మండల పరిషత్ అధ్యక్షుడుబంగారు శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వర్, బిఆర్ఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, ఆత్మకూరు మాజీ మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ యాదవ్,తదితరులతో పాటుగా పలువురు ప్రముఖులుపాల్గొన్నారు.

## కేంద్ర పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



సన్నబియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న దృశ్యం

**అలంపూర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి అన్నారు. రాష్ట్ర బిజెపి నాయకురాలు మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ఆదేశాల మేరకు శనివారం వడ్డేపల్లి మండలం తిమ్మాజి పల్లె గ్రామంలో మండలాధ్యక్షులు బోయ నాగరాజు ఆధ్వర్యంలో గావ్ చలో గర్ చలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ముందుగా హనుమాన్ జయంతి సందర్భంగా స్థానిక ఆలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ప్రజలను కలుస్తూ ప్రజలకు అందిస్తున్న రేషన్ బియ్యం 80శాతం కేంద్ర ప్రభుత్వాన్ని కేవలం 20 శాతం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అని తెలిపారు. చిన్నారులకు పౌష్టిక ఆహార లోపం ఉండకూడదని అంగన్వాడి కేంద్రాలలో పోషక విలువలతో కూడిన పదార్థాలు కేంద్ర ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం గురించి పాఠశాలలో ఉపాధ్యాయులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశభద్రత ఉంటుందని తెలిపారు. రైతుల ఎరువులకు రాయితీ అందించడమే కాకుండా పీఎం కిసాన్ గిట్టుబాటు ధర స్థానిక సంస్థలకు నిధులు వంటి పలు అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలనుగడపగడపకు వెళ్లి ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో, బిజెపి నాయకులు శశి కుమార్ సంజీవరెడ్డి, నరసింహ, అలంపూర్ సోషల్ మీడియా కన్వీనర్ వేణుగోపాల్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, బీజేవైఎం ఉపాధ్యక్షులు వెంకట్‌రాములు బూత్ అధ్యక్షులు రాఘవేంద్ర, శీను, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పీయూలో ప్రాంగణ ఎంపికలు

◆ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి : పియు పిజి కాలేజ్ ప్రిన్సిపాల్ డా. మధుసూదన్ రెడ్డి



ఇంటర్వ్యూలను పరిశీలిస్తున్న డా. మధుసూదన్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** యువతకు వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించేలా ముందుకు సాగాలని పాలమూరు విశ్వవిద్యాలయ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా. మధుసూదన్ రెడ్డి అన్నారు. పాలమూరు యూనివర్సిటీలో సెమినార్ హాల్‌లో ఎమ్ఎస్ఎన్ లేబరేటరీ ఆధ్వర్యంలో క్యాంపస్ సెలెక్షన్స్ నిర్వహించారు. యూనివర్సిటీ పీజీ కాలేజీ ప్రిన్సిపాల్ డా. మధుసూదన్ రెడ్డి,హెచ్‌ఆర్ సుబ్బారావు, క్యూసీ మేనేజర్లు, ప్లేస్మెంట్ ఆఫీసర్ డా.ఎస్.ఎన్. అర్జున్ కుమార్‌తో కలిసి సెమినార్ హాల్‌లో క్యూసీ, క్యూఎ, ప్రొడక్షన్ పోస్టుల కోసం యూజీ, పీజీ రసాయన శాస్త్రం విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ ప్రారంభించారు. ప్లేస్మెంట్ ఆఫీసర్ డా. ఎస్.ఎన్. అర్జున్ కుమార్ మాట్లాడుతూ 60 మందికి పైగా విద్యార్థులు ఈ డ్రైవ్‌లో పాల్గొన్నారని, మొదటి దశగా రాత పరీక్ష ఉంటుందని, రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు తరువాత ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయన్నారు. తుది జాబితాను త్వరలో ప్రకటిస్తామని అన్నారు.

## గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం విజయవంతం

**ధన్వాడ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** మరికల్ మండల కేంద్రంలో శనివారం జైశ్రీరామ్ కేంద్ర ప్రభుత్వం పిలుపుమేరకు తలపెట్టిన గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మరికల్ పట్టణ కేంద్రంలో ఎస్సీ కాలనీలో రాష్ట్ర ఓబిసి నాయకులు కేంచె శ్రీనివాసులు ముఖ్య అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించి ప్రధానమంత్రి ప్రతి గ్రామానికి అందిస్తున్న పథకాల గురించి వివరించడం జరిగింది. అలానే పీఎం శ్రీ పథకంలో భాగంగా ఎంపిక అయిన మరికల్ బాలుర హైస్కూల్‌ను సందర్శించి అక్కడ కేంద్ర ప్రభుత్వ నిధులతో కొన్న లాప్టాప్‌లు కంప్యూటర్లు గార్డెన్ సామాను టీవీలను పరిశీలించడం జరిగింది. విద్యార్థులు టెక్నికల్ విజ్ఞాన పరికరాల ద్వారా అభివృద్ధి చెందాలనే ప్రతి ఒక్క పాఠశాలకువిజ్ఞాన పరికరాలను అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మంగలి వేణు గోపాల్, మోహన్‌రెడ్డి, శివకుమార్, రాజేష్, శ్రీరామ్, రమేష్, వెంకటేష్,మహేష్,నిఖిల్, చెన్నయ్య, శ్రావణ్, రాఘవేంద్ర, వెంకటేష్, మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడ నూతన ఎస్సైగా ఎన్.రాజశేఖర్

**ధన్వాడ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** ధన్వాడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్‌హెచ్‌ఓగా వి.రాజశేఖర్ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఇతను ఇంతకుముందు నాగర్‌కర్నూల్ జిల్లా విఆర్ నుండి బదిలీపై ధన్వాడ ఎస్‌హెచ్‌ఓగా రావడం జరిగింది. ఇంతకుముందు ధన్వాడ ఎస్సైగా ఉన్న రమేష్, నాగర్ కర్నూల్ జిల్లా విఆర్‌కు బదిలీ అయ్యారు.ధన్వాడ నూతన ఎస్‌హెచ్‌ఓగా ఎన్‌రాజశేఖర్ బాధ్యతలు తీసుకున్న అనంతరం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను క్యాంప్ కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎస్పీ నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపి మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ధన్వాడ నూతన ఎస్సై మాట్లాడుతూ ధన్వాడ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా శాంతి భద్రతలు పరిరక్షించడం జరుగుతుందని తెలిపారు. అక్రమవ్యాపారాలు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## బాధితుడికి సెల్ ఫోను అప్పగించిన సీఐ

**వెల్దండ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** చారగొండ మండల కేంద్రానికి చెందిన గోపాల్ తన సెల్ ఫోన్‌ను గత నెల పోగొట్టుకున్నారు. వెంబడే సిఈఐఆర్ యాప్‌లో దరఖాస్తు చేసుకోగా... వెల్దండ సర్కిల్ పోలీసులు విచారణ చేపట్టి క్రైమ్ కానిస్టేబుల్ అంజినాయక్ హైదరాబాదులో ఉన్న సెల్ ఫోన్ దొంగను పట్టుకొని అదుపులోకి తీసుకొని అతని ద్వారా ఫోను బాధితుడికి శనివారం వెల్దండ పోలీస్ సర్కిల్‌కార్యాలయంలో సిఐ విష్ణువర్ధన్ రెడ్డి సెల్ ఫోను బాధితుడు గోపాలకు అందించారు. మొబైల్ ఫోన్ కేసును చేదించినక్రైమ్ కానిస్టేబుల్‌అంజి నాయక్‌ను సిఐ అభినందించారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**వెల్దండ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు చిమ్ముల తిరుపతిరెడ్డి కుమారుడు అల్వాల్‌రెడ్డి ఇటీవల మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో నాయకులు మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనునాయక్, కొండల్‌యాదవ్, రమేష్‌నాయక్, దేవిలాల్, లక్ష్మణ్, జయరాంతో పాటు తదితరులు ఉన్నారు.



మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

## శ్రీకురుమూర్తి స్వామి సన్నిధిలో డిఇఓ

**చిన్నచింతకుంట, ఏప్రిల్12 ప్రభాతవార్త:** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీకురుమూర్తి స్వామిని శనివారం జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ దంపతులు దర్శించుకున్నారు. స్వామి వారి కొండపైకి డీఈఓ దంపతులు చెరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి పాదుకలను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు డీఈవో దంపతులను శాలువాతో సత్కరించి ఆలయ విశిష్టతను వివరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ధరూర్ శివాలయంలో డీకే స్నిగ్ధరెడ్డి ప్రత్యేక పూజలు

**గద్వాల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** ధరూర్ మండల కేంద్రంలో కొండేటి ఆంజనేయ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన, శివలింగ ప్రతిష్టాపనలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే స్నిగ్ధ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డికె స్నిగ్ధా రెడ్డి ని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిల్ మెంబర్ బండల వెంకటరాములు, జిల్లా ఉపాధ్యక్షుడు దరూర్ కిష్టన్న, జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు మీర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, పాండు, సాయి తదితరులు హాజరయ్యారు.

## శివ కాలభైరవ ఆధ్యాత్మిక పాట ఆవిష్కరణ

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన కె.నాగరాణి కాలభైరవ ఆధ్యాత్మిక పాటను రచించి దర్శకత్వం వహించిన పాటను హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా. కె.రాజ్ కుమార్ రెడ్డి లాంఛనంగా పాటను ఆవిష్కరించారు. అనంతరం రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చక్కని ఆధ్యాత్మిక కథతో రూపుదిద్దుకున్న శివ కాలభైరవ ఆధ్యాత్మిక పాటను యూట్యూబ్ ద్వారా ప్రతి ఒక్కరూ చూసి ఆదరించాలని ప్రేక్షకులను కోరారు. నారాయణపేటకు చెందిన పేద కళాకారుని కె.నాగరాణి రచించి, దర్శకత్వం వహించిన శివ కాలభైరవ ఆధ్యాత్మిక పాటకు భీష్మ రాజ్ ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి పేద కళాకారులను ప్రోత్సహించేందుకు తమ ఫౌండేషన్ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న ,బాలాజీ, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, హన్మంతు, రుద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎం.సంతోష్, గోపాల్‌గౌడ్,అశోక్, వై.సంతోష్,నర్సింహనాయుడు, చల్లా వెంకటేష్,గోపాల్, శివరాజ్, వంశీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పేటలో విద్యుత్ అంతరాయం

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు పట్టణంలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ మహేష్ గౌడ్ తెలిపారు. ఇటీవల ఈదురు గాలులు వీస్తుండటంతో స్థానిక సివిల్ బహార్ పేట, దన్‌గడ్డ, పరిమళాపురం, యాద్గిర్ రోడ్డు శాంతి నగర్ ప్రాంతంలో విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్నందున ఈ విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. నారాయణపేట పట్టణంలో ఉన్న సివిల్ లైన్, చిన్నపిల్లల దవఖాన, యాద్గిర్ రోడ్డు, సత్యసాయి, వీ.ఐ.పి. ఫీడర్‌లకు పై ఉన్న విద్యుత్ వినియోగదారులు ఈ విద్యుత్ అంతరానికి సహకరించాలని ఏఈ కోరారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి

**ఇటిక్యాల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** మండల పరిధిలోని 44వ నెంబర్ జాతీయ రహదారి మునగాల శివారు ప్రాంతం మామిడి తోట వద్ద శుక్రవారం రాత్రి సమయంలో గద్వాల పట్టణానికి చెందిన కళ్యాణ్ కుమార్ అనే వ్యక్తి వల్లూరులో బంధువుల వివాహ కార్యక్రమం ఉండటంతో ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. గుర్తు తెలియని వాహనం అతనిని బలంగా ఢీకొంది. బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే కళ్యాణ్ కుమార్ (27) మృతి చెందినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. మృతునికి భార్య,ఒక కుమారుడు ఉన్నట్లు భార్య సరోజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు వెండి పథకాలు అందజేత



**ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** గత సంవత్సరం మండలానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు ఎక్కువ మార్కులు పొందిన విద్యార్థులను శనివారం వెండి పథకాలతో గ్రామస్తులు ఉపాధ్యాయ బృందం సత్కరించారు. ఈ సందర్భంగాస్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.కాళిదాసు మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన ఎస్ ఎల్ మురళీకృష్ణ తండ్రి ఎస్ ఎల్ నరసింహులు జ్ఞాపకార్థం గత సంవత్సరం పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ ,తృతీయ స్థానమును సాధించి ఉత్తీర్ణత పొందిన కే.గణేష్, శేఖర్, సాయి అను విద్యార్థులకు పాఠశాల ఆవరణలో వెండి పథకాలను అందజేయడం జరిగిందని హెచ్ఎం తెలిపారు. దీనిని ప్రేరణగా తీసుకొని విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టి ఎక్కువ మార్కులు సాధించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి శ్రీనివాసులు, గ్రామ పెద్దలు దీర్ఘాయువు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుడికి పరామర్శ



బాధితుడిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**వెల్దండ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** వెల్దండ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లి శ్రీను ముదిరాజ్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జయపాల్‌యాదవ్ శనివారం శ్రీను ముదిరాజ్‌ను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి, మాజీ ఎంపీపీ పుట్టరాంరెడ్డి,నాయకులు జంగిలి నిరంజన్, తిరుమలరావు, జంగిలి యాదగిరి, అశోక్, జోగయ్య, శేఖర్, శ్రీనివాసులు, గణేష్, శ్రీను, హనుమంత్, కిషన్, శంకర్ తదితరులు ఉన్నారు.

## రావులపల్లిలో తీవ్ర తాగునీటి ఎద్దడి

■ పక్షం రోజులుగా మహిళలు ఖాళీ బిందెలతో కుస్తీ
■ తాగు నీరందించాలని బిందెలతో నిరసన


రావులపల్లిలో తాగునీటి ఎద్దడిని తొలగించాలని ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

**భూత్పూర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం రావులపల్లిలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. బిందెడు నీళ్ల కోసం మహిళలు కుస్తీ పట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. వ్యవ సాయ పనుల కోసం పెందలాడనే వెళ్ళాల్సిన తాము బిందెడు మంచినీటి కోసం పనులకు స్వస్తి చెప్పాల్సిన పరిస్థితి దాపురించిందని గ్రామానికి చెందిన మహిళలు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత మండల అధికారులు తక్షణం స్పందించి తమ గ్రామంలో నెలకొన్న తీవ్ర మంచి నీటి ఎద్దడిని తొలగించాలని రావులపల్లి గ్రామ మహిళలు, గ్రామస్తులు కోరుతున్నారు.

## విద్యార్థులకు ఉచిత ఆన్లైన్ సేవలు

**చిన్నంబావి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** చిన్నంబావి మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత ఆన్లైన్ సేవలు అందించనున్నట్లు మీ శ్రేయోభిలాషి ఫౌండేషన్ డైరెక్టర్ పెరుమాల శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఫౌండేషన్ కార్యాలయంలో 10వ తరగతి విద్యార్థులకు ఉచిత ఆన్లైన్ సేవలు అందిస్తూ ఆయన మాట్లాడారు. మండల పరిధిలోని పదవ తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యా కోసం పాలీసెట్, అగ్రిసెట్, టిఎస్ ఆర్‌జెసి, బీసీ రెసిడెన్షియల్, ఎస్సీ రెసిడెన్షియల్, ఐటిఐ, ప్రభుత్వ జూనియర్ కళాశాల అడ్మిషన్స్, రెవెన్యూ సేవలైన కుల,ఆదాయ, స్థానిక ధ్రువీకరణ పత్రాల జారీ, వారికి సంబంధించిన దరఖాస్తులకు ఎలాంటి సర్వీస్ చార్జీలు లేకుండా ఉచితంగా ఆన్లైన్ సేవలు చేయబడునని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా తన ఫౌండేషన్ ద్వారా వందల మంది విద్యార్థులను 5 తరగతి గురుకుల పాఠశాలలో చేర్చడం జరిగిందని, మండల పరిధిలో 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన వందల మందికి ఆన్లైన్ సేవలు గత 10 సంవత్సరాల నుండి ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం ర్యాంకులతో సంబంధం లేకుండా ఉచిత ఆన్లైన్ సేవలు అందిస్తామని అన్నారు. ఈ అవకాశాన్ని చిన్నంబావి మండల పదవ తరగతి విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ఆన్లైన్ ఫీజులు, సర్వీస్ ఛార్జ్, జిరాక్స్ అన్ని ఉచితంగా అందించబడతాయని పెరుమాల శ్రీనివాస్ తెలియజేశారు. ఉచిత ఆన్లైన్ సేవలు పొందే విద్యార్థులు చిన్నంబావిలో మైత్రి మీసేవ సెంటర్లో 9849928522 సంప్రదించవలసిందిగా తెలియజేశారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

■ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య


చలో వరంగల్ పోస్టర్లను అతికిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**జడ్చర్ల, ఏప్రిల్12 ప్రభాతవార్త;** వరంగల్లో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కొడగల్ యాదయ్య కోరారు. భారత రాష్ట్ర సమితి ఛలో వరంగల్ బహిరంగ సభ వాల్ పోస్టర్ గోడపత్రిక గోడకు అంటించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ పార్టీ ఏర్పడి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా వరంగల్‌లో రజతోత్సవ బహిరంగసభ ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ సభకు వేలాదిగా కార్యకర్తలు తరలి రావాలని కోరారు.జడ్చర్ల నియోజకవర్గము నుండి 3000 మంది కార్యకర్తలు సభకు బయలుదేరుతున్నట్లు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణిల్ చందర్, పాలాది రాంమోహన్, ఇంతియాజ్ ఖాన్, శంకర్ నాయక్, గిరియాదవ్, శ్రీకాంత్, వీరేశ్, నిజాం పాల్గొన్నారు.

## శిశువులకు పోషణ పక్వాడ

**చిన్నంబావి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో రెండవ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పోషకాహారం గురించి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సమతుల పోషక ఆహారం విద్యార్థులకు సమకూర్చి వారి ఎదుగుదలకు సమృద్ధిగా అందే ఆహారాన్ని అందించాలని అంగన్వాడి సెంటర్ కార్యకర్త లేంకపల్లి మణెమ్మ అన్నారు. ఈ పోషణ పక్వాడ కార్యక్రమం ఏప్రిల్ 8 నుండి 22 వరకు నిర్వహించడం జరుగుతుందని, శిశువులకు రక్తహీనత లేకుండా పోషకాలు గల ఆహారం అనగా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు,పాలు,చిరుధాన్యాలు, తృణధాన్యాలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. రక్తహీనత ఎక్కువగా కౌమార దశలో ఉన్న పిల్లలు గర్భవతులు, బాలింతలు, పిల్లలో ఎక్కువగా ఉంటుంది. వీరు ఎక్కువగా ఆహారం తీసుకోవాలి అని చెప్పడం జరిగింది. ఆహారంతో పాటుగా పరిశుభ్రత పాటించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త మణెమ్మ, గర్భవతులు, బాలింతలు, కిశోరబాలికలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం ఉపాధిలో రాణించాలి

**చిన్నచింతకుంట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంత మహిళలు స్వయం ఉపాధిలో రాణించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టెం శివకుమార్ అన్నారు. శనివారం మండలంలోని చిన్న వడ్డెమాన్ గ్రామంలో ఓఎంఐఎఫ్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద మహిళలకు ఉపాధి కల్పించేందుకు ఉచితకుట్టు మిషన్ శిక్షణకేంద్రాన్ని ఏర్పాటు చేశారని దీనిని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఓఎమ్ఐఎఫ్ కోఆర్డినేటర్ ఎల్లప్ప, జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఓఎమ్ఐఎఫ్ ఆధ్వర్యంలో అనేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశామని మహిళలు స్వయం ఉపాధిలో రాణిస్తున్నారు. గ్రామంలోని మహిళలందరూ కుట్టు మిషన్ శిక్షణ పాల్గొని సొంతంగా కుట్టు మిషన్ ఏర్పాటుతో ఆర్థికంగా ఎదగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు అమరేష్ ,బోరింగ్ శ్రీను ,దయానంద్, ప్రిన్స్ రవీందర్ ,కురుమూర్తి, దేవదానం, అంజి, గ్రామ కో ఆర్డినేటర్ పారిజాత బృందం పాల్గొన్నారు.

## గద్వాల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**గద్వాల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** గద్వాల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం శనివారం ప్రమాణ స్వీకారం (ఓత్) చేశారు.ఎన్నికలలో కావలి నర్సింహులు ప్యానల్ మంచి మెజార్టీతో ప్రధాన స్థానాలన్ని కైవసం చేసుకుంది. శుక్రవారం హోరా హోరిగా సాగిన ఈ నూతన కార్యవర్గ ఎన్నికల్లో కావలి నరసింహులు అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడిగా ఎండి ఖాజా మహినుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా కె జయసింహ రెడ్డి, స్పోర్ట్స్ సెక్రటరీగా టి.రామకృష్ణలు ఓత్ తీసుకున్నారు. అలాగే జాయింట్ సెక్రటరీగా ఎన్ విజయకుమార్, కోశాధికారిగా డికె రాజు, మహిళ ప్రతినిధిగా పి.మాధవిలత,కార్యవర్గ సభ్యులుగా అభినయ్ కార్గిల్ పటేల్, లక్ష్మీనారాయణ రెడ్డి, ఎం.మధుసూదన్ బాబు, చుక్క నారాయణరెడ్డి, మోలా సాబ్, పి.శేషి రెడ్డి, టి.శివ ప్రియ, టి.తరుణ్ కుమార్, డి.వెంకట్రామిరెడ్డి, ఎం.వెంకటేష్‌లు కూడా ఓత్ తీసుకున్నారు. ఎన్నికల అడహక్ కమిటీ సభ్యులు నాగరాజు,రాజేశ్వర్, రాధాకృష్ణ రెడ్డి,రాములు శుక్రవారం ఎన్నికలు నిర్వ హించారు. మొత్తం 149 ఓటర్స్ ఉండగా 144 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, 5 మంది న్యాయ వాదులు ఓటు హక్కును వినియోగించుకోలేదు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కావలి నరసింహులు మాట్లాడుతూ పూడూరు శివారులో కాకుండా గద్వాల శివారులోనే జిల్లాన్యాయస్థానం నిర్మాణం కోసం తమ కార్యవర్గం కృషి చేస్తుందని ఈ సందర్భంగా న్యాయవాదులకు హామీ ఇచ్చారు. పార్లమెంటు సభ్యురాలు డికె అరుణ తో పాటు ప్రధాన పార్టీలకు చెందిన పలువురు నేతలు, ప్రజాసంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ నేతలు నూతన కార్యవర్గ సభ్యులకు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజశేఖర్ రెడ్డి, గట్టు సురేష్ లతో పాటు ఈ ప్యానల్‌కు మద్దతు ఇచ్చిన న్యాయవాదులు పాల్గొన్నారు.

# వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్పించేందుకు కృషి

◆మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి

**మక్తల్,ఏప్రిల్12 ప్రభాతవార్త:**ఎలాంటి కుల వృత్తులు లేకపోవడంతో ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పూర్తిగా వెనుకబాటుతనానికి గురైన వాల్మీకి బోయల చిరకాల కాంక్ష అయినటువంటి ఎస్టీ జాబితాలో చేర్చే విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మక్తల్ మండలంలోని గడ్డంపల్లిలో హనుమాన్ జయంతి సందర్భంగాశనివారం ఆదికవి వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపనను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించి వాల్మీకి మహర్షి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట చేశారు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదికవిగా పేరుగాంచిన వాల్మీకి మహర్షి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగాతీసుకుని జీవితంలోముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గత జీవితంలో వేటగాడిగా, ఒక దొంగగా ఉన్నటువంటి వాల్మీకి


వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

రామ నామాన్ని జపించివాల్మీకి మహర్షిగారూపాంతరం చెంది రామాయణ ఇతిహాసాన్ని ప్రపంచానికి తెలియచేయడం జరిగిందన్నారు. బీసీలలో అత్యంత వెనుకబడిన వాల్మీకి బోయలను బీసీ ఏ నుంచి ఎస్టీ జాబితాలో చేర్పిస్తే విద్య, ఉద్యోగాల్లో వారికి అవకాశాలు కలిగి మేలు జరిగే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఈ విషయమై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని ఆయన అన్నారు. త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే అంశాన్ని ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే గడ్డంపల్లి, అంకెన్ పల్లి, అనుగొండ ముంపు గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ బి. కొండయ్య, బికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి,డిసిసిబి మాజీ చైర్మన్ గట్టుతిమ్మప్ప, మాజీ జడ్పిటిసి జి.లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హనుమంతు తదితరులు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు రవికుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహాగౌడ్, నాయకులు కోళ్ల వెంకటేష్, కావలి శ్రీహరి, బల్గెర నారాయణరెడ్డి, రేవల్లి కృష్ణ, కట్టా సురేష్, మాజీ సర్పంచులు త్రివేణి జ్ఞానేశ్వర్, గడ్డం రమేష్,అంకెన్ పల్లిలక్ష్మణ్, నాయకులు నవరన్న, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ గావ్ చలో, బస్తి చలో కార్యక్రమం

**శ్రీరంగాపూర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** రాష్ట్ర పార్టీ సూచన మేరకు వనపర్తి నియోజకవర్గంలో గావ్‌చలో బస్తి చలో కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి బిజెపి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు చేరవేసే దిశగా శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామంలో శ్రీరంగాపురం మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ నాయుడు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడు, విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ముఖ్యంగా వీర సముద్రం చెరువు కట్టకు గండిపడడం ద్వారా నిల్వ ఉన్నటువంటి నీరు లీకేజీ రూపంలో వృధా కావడం జరుగుతుందని దీనిద్వారా కంబాలపురం, తాటిపాముల దాదాపు 1000 ఎకరాల పంట చేసుకోవడానికి వచ్చే నీరుఅంతా లీకేజీ రూపంలో వెళ్లడం ద్వారా రైతులు చాలా నష్టపోతున్నారని ఎన్నో రోజుల నుంచి ఈ సమస్య అలాగే ఉందని గ్రామానికి వచ్చినటువంటి భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రజల ద్వారా తెలుసుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం వీరసముద్రానికి ఒక కోటి రూ.60 లక్షల మరమ్మత్తుల పనుల కోసం నిధులు ఇచ్చిందని అక్కడ కేవలం అడపా దడప పనులు చేశారని ఈ యొక్క నిధులపై ఎంక్వయిరీ చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చి ఈ


ప్రాథమిక పాఠశాలను సందర్శించిన బిజెపి నాయకులు

గండిని కూడా త్వరలో బాగు చేయాలని లేకపోతే కంబాలపురం తాటిపాముల గ్రామం ప్రజలతో కలిసి కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేస్తామని ఈ సమస్య పరిష్కరించేంత వరకు భారతీయ జనతా పార్టీ తరపున ప్రతి ఒక్కరము మీ వెన్నంటి ఉంటామని ప్రజలకు తెలియజేయడం జరిగింది. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి వీర సముద్రం యొక్క సమస్యను అక్కడ ప్రజల ముందే సంబంధిత అధికారులకు ఫోన్లో మాట్లాడి ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా ఈ గండిని ఎలలా వదిలేశారని అడగడం జరిగింది. వర్షాకాలంలోగా ఈ వీరసముద్రం యొక్క గండికి మరమ్మతులు చేస్తే చెరువు నీళ్లతో నిండుగా ఉండి ప్రజల సమస్యలు రైతుల సమస్యలు తీరుతాయని సంబంధిత అధికారులకు చెప్పడం జరిగింది.

**ప్రాథమిక ఉన్నత పాఠశాల సందర్శన :** గ్రామంలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి పౌష్టికమైన ఆహారం అందుతుందా లేదా అని వంట గదులను పరిశీలించి వారికి చేసినటువంటి భోజనాలను భారతీయ జనతా పార్టీ నాయకులు రుచి చూడడమే కాకుండా విద్యార్థుల ద్వారా వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నారాయణ,మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాష్ట్రకౌన్సిల్ మెంబర్ వేమారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడు, శ్రీరంగాపురం మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ నాయుడు,పట్టణ అధ్యక్షులు క్రాంతి నాయుడు, శ్రీరంగాపురంమండల,వనపర్తి మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న బిజెపి నాయకులు

# తిమ్మాపురంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఇటిక్యాల, ఏప్రిల్12 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో రబిలోరైతులు పండించిన వరికిక్వింటాల్‌కు రూ.2320 ప్రభుత్వం మద్దతు ధర కల్పించిందని అలాగే అదనంగా క్వింటాల్‌కు రూ. 500ల బోనస్ కూడా చెల్లిస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ అన్నారు.శనివారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు అల్లంపూర్ మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ రుక్మానందరెడ్డి,డిఆర్‌డిఏ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని అధికారులతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు 2లక్షల రుణమాఫీ, రైతు భరోసా, రైతుబీమా, ఆత్మీయ భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. రబీలో జూరాల ప్రాజెక్టు కింద వ్యవసాయ బోర్ల కింద పండించిన వరిని ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చి అలాగే బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తుందనిఅధికారులు సూచించిన ప్రకారం వారిని ఆరబెట్టుకొని 17 శాతం తేమ ఉండేలా చూసుకుని కొనుగోలు కేంద్రానికి రైతులుతీసుకువచ్చి అమ్ముకోవాలని ఏ గ్రేడ్ రకం రూ.2320 సాధారణ రకం రూ.2300 ప్రభుత్వం క్వింటాల్‌కు ధర రైతులకు చెల్లిస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం దేవానందం, సి.సి. బీచుపల్లి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు నర్సి రెడ్డి,మద్దిలేటి యాదవ్,ఉమాపతి నాయుడు, వెంకటన్న, లక్ష్మన్న. సాంబశివుడు. గ్రామ ఐక్య సంఘం అధ్యక్షురాలు రవీంద్రమ్మ,కార్యదర్శి కళావతి, వివోఏ వేణుగోపాల్ పాల్గొన్నారు.


తిమ్మాపురంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి


మాట్లాడుతున్న విశ్రాంత ఉద్యోగుల సంఘం మక్తల్ అధ్యక్షుడు బి.గోపాలం

**మక్తల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు కొత్త పిఆర్సిని ప్రకటించి న్యాయం చేయాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం మక్తల్ అధ్యక్షుడు బి.గోపాలం డిమాండ్ చేశారు. మక్తల్ పట్టణంలో శనివారం విశ్రాంత ఉద్యోగుల ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్లకు బకాయి ఉన్న నాలుగు డీఏలను నగదు రూపంలో చెల్లించాలన్నారు. అలాగే అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ ఉచిత వైద్య సేవలను అందించాలన్నారు. పెన్షనర్ల జీవితాలను అధోగతి పాలు చేసేందుకు కేంద్రం నూతన చట్టాన్ని రూపొందించి అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నదని ఆయన అన్నారు. ఈ చట్టం వల్ల పెన్షనర్లు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని, తక్షణమే ఈ నూతన చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా విశ్రాంత ఉద్యోగుల సమావేశం త్వరలోనే మక్తల్ పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని, జిల్లా నలుమూలల నుండి విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు సిద్ధిలింగయ్య, సూర్య ప్రకాష్, కిష్టయ్యగౌడ్, మల్లికార్జున్, జనార్దన్, సురేందర్, నారాయణరెడ్డి, రాములు, నరసయ్య,తులసప్ప, సిద్ధిరాములు, తిప్పారెడ్డి, నరసమ్మ, బసన్న, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఆంజనేయ స్వామికి లక్ష తమల పత్ర అర్చన

**కల్వకుర్తి, ఏప్రిల్12 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో శనివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఉదయం 5గంటల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో అర్చన,అభిషేకం కోసం బారులు తీరారు. దేవాలయ ప్రాంగణంలో శ్రీ ఆంజనేయస్వామికి లక్ష తమలపత్ర అర్చన పూజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు శ్రీసీతారామంజనేయస్వామి దేవాలయం కమిటీ సభ్యులు పూజా సామగ్రి అందించారు. గీతా పారాయణం, హనుమాన్ చాలీసా,పారాయణము చేశారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు,భోజన ప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం5 గంటలకు భక్తులు పట్టణంలోని ప్రధాన కూడళ్ల ద్వారా బైకలకు కాషాయ జెండా కట్టి జైశ్రీరామ్, జైశ్రీఆంజనేయం అంటూ బైక్‌ర్యాలీ, ఆనంతరం ప్రత్యేకవాహనంలో అంజనేయస్వామి ఉత్సవ విగ్రహాన్ని పట్టణంలోనిప్రధాన కూడళ్లలో శోభయాత్ర భోజనాలు, కోళాటాలు, బాణసంచా కాలుస్తూ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.



## మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**గద్వాల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సమీపంలో నూతన దామ సువర్ణ మహేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే కి హాస్పిటల్ డాక్టర్లు శాలువాతో సత్కరించారు. అనంతర ఎమ్మెల్యే హాస్పిటల్ ను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్యము అందించాలని డాక్టర్లకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడు,జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ప్రతాప్ గౌడ్, విజయ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు పూడూరు కృష్ణ, సాయి శ్యామ్ రెడ్డి,నరహరిగౌడ్,సుధాకర్ సుదర్శన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహభావం పెరుగుతుంది



**బిజినేపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** క్రీడల వల్ల స్నేహభావం, ఐక్యత పెరుగుతాయని, అలాగే క్రీడలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవిందు రామకృష్ణ అన్నారు. పాలెం గ్రామంలో వాంటెడ్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో తమటం సౌందర్య జయకృష్ణగౌడ్ నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నీని శనివారం ప్రారంభించారు. టాస్ వేసి క్రీడలను ప్రారంభించి అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ క్రీడల వల్ల యువత మధ్య ఐక్యత పెరుగుతుందని, మానసిక ఉల్లాసంతోపాటు శారీరక దృఢత్వం పెరుగుతుందన్నారు. క్రీడలతో నాయకత్వ లక్షణాలు అలవడతాయని, జీవితంలో ఎంచుకున్న లక్ష్యాలను సాధించడంలో దోహదపడతాయని చెప్పారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడలపై దృష్టి పెట్టాలన్నారు. క్రీడా పోటీల నిర్వహణ వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలతో స్నేహభావం పెరగడానికి ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో జయకృష్ణ, వెంకటేష్‌రెడ్డి, భీమనిప్రశాంత్, సంపత్, అభిలాష్, దేవేందర్, అజయ్, నరేష్, అమాన్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదానం

**గద్వాల టౌన్, ఏప్రిల్12 ప్రభాతవార్త:** శ్రీహనుమాన్ జయంతి సందర్భంగా జమ్మిచెడ్ గ్రామ సమీపంలో వెలిసిన అడవి ఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా పూజలు చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వచించారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ హనుమాన్ జయంతి వేడుకలను కుర్వ బట్టీస్ రాముడు ఆధ్వర్యంలో నిర్వహించగా మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథులుగా జమ్మిచేడ్ శ్రీ జమ్ములమ్మ ఆలయ మాజీ ఛైర్మెన్ సతీష్ హాజరై అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుర్వ రమేష్, కుర్వ భాస్కర్ మహేశ్, పర్శరాముడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జల వనరుల సాధనకై సదస్సు

**ఉప్పునుంతల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** నేడు అచ్చంపేట పట్టణంలోని టీఎన్జీవో భవనంలో ఉదయం 10 గంటల నుంచి జల వనరుల సాధనకై సదస్సు నిర్వహిస్తున్నట్లు పాలమూరు అధ్యయన వేదికశాఖ వెంకటేష్‌గౌడ్, బాలస్వామి, గాజుల లక్ష్మీనారాయణ, విష్ణువర్ధన్ రెడ్డి,ఎం. నారాయణ, అశోకు, శ్రీను, తిరుపతయ్యలు పిలుపునిచ్చారు.ఈదుల రిజర్వాయర్ నుంచి దిండి ద్వారా నల్గొండకు కృష్ణా జలాల తరలింపు అడ్డుకోవాలని, కల్వ కుర్తి ఎత్తిపోతల పథకాన్ని (కెఎల్ఐ) సంపూర్ణంగా పూర్తి చేసు కోవాలని వారు పిలుపునిచ్చారు. పాలమూరు డిండి ప్రతిపాదనలు రద్దు చేయాలని, కృష్ణానదిలో తెలంగాణ న్యాయమైన వాటా కేంద్రం వాటాతెల్చాలని డిమాండ్ చేస్తూ,ఆమ్రాబాద్, పదర మండలాలకు సత్వరమే ఎత్తిపోతల పథకం చేపట్టాలని, అచ్చంపేట లిఫ్టులో రుసువులుచెరువు రామగిరి,తెగిపోయిన చెరువులను రిజర్వాయర్‌గా చేపట్టి భూముల ముంపు నివారించాలని, భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని పలు డిమాండ్లతో కూడిన జలవనరుల సదస్సులో చర్చించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈసాధన సదస్సుకు మేధావులు, ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని వారు కోరారు.

## మానవత్వం చాటుకున్న యువకులు


బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న యువకులు

**బిజినేపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** నంది వడ్డేమాన్ గ్రామానికి చెందిన సాకలి సాయిలమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో నిరుపేద కుటుంబానికి గ్రామ యువకులు శెట్టి రాజేష్, విష్ణువర్ధన్ రెడ్డి అండగానిలిచారు. మృతురాలి కుటుంబీకులకు అంత్యక్రియల కోసం ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందించి దాతృత్వం చాటుకున్నారు. నిరుపేదైన సాయిలమ్మ గ్రామంలో అందరితో కలివిడిగా ఉండేదని ఆమె మృతి బాధాకరమన్నారు. మృతురాలి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి భవిష్యత్తులో సైతం కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఊషన్న,సాకలి శంకరు, కారుకొండ వెంకటేష్, వీరస్వామి ఉప్పుగంటి సుదర్శన్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పథకాలపై ప్రజలకు అవగాహన

**పెబ్బేరు, ఏప్రిల్12 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపాలిటీలో చౌడేశ్వరి దేవి ఆలయం వీధిలోని బస్తీ వాసులను కలిసి వారి యొక్క బాగోగులు తెలుసుకొని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఉజ్వల యోజన, స్వచ్ఛభారత్, ముద్ర ఆయుష్మాన్, భారత్ కిసాన్ సమాన్ నిధి, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన అనేక సంక్షేమ పథకాలు కేంద్ర నిరుపేదల జీవితాల్లో గొప్పపరివర్తన తీసుకొచ్చాయనిప్రజల యొక్క మాటల్లో వ్యక్తం చేయడం జరిగింది. ఈ నిధులను కేంద్రం నేరుగా గ్రామ పంచాయతీలకు మున్సిపాలిటీలకు ఇవ్వడం వల్ల గ్రామ స్వరాజ్యానికి బాటలు వేశారు, అమృత్ పట్టణాభివృద్ధి పథకం దీని ద్వారా చేపట్టినటువంటి పట్టణాల అభివృద్ధి ఎంతో బాగుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది. నరేంద్ర మోడీ నాయకత్వంలోనిధులు అవినీతి రహితంగాఅంత్యోదయ ఆశయంతో అట్టడుగు వారికి చేరడం ఎంతో అభినందనీయం. 6 గ్యారెంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, అసంబద్ధ హామీలను నెరవేర్చలేక ప్రజల్లోకి ఎల్లలేని పరిస్థితిలో ఉన్నందున రాబోయే మున్సిపల్‌ఎన్నికల్లో ప్రజలు బిజెపి నాయకత్వానికి పట్టం గడ్డానికి సుముఖంగా ఉన్నారని బిజెపి జెండా మున్సిపల్ పై ఎగరడం ఖాయమనిఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర కౌన్సిల్ నెంబరు వేమారెడ్డి, టౌన్ అధ్యక్షుడు క్రాంతి నాయుడు, రామకృష్ణ, బిజెపి సీనియర్ నాయకులు, జిల్లా కౌన్సిల్ నెంబర్ రంగస్వామి గౌడ్, శ్రీకాంత్ యాదవ్, సర్వేశ్వర్ గౌడ్, రామకృష్ణ, మొదలైన ముఖ్య నాయకులు పాల్పంచుకోవడం జరిగింది.


సంక్షేమ కార్యక్రమాలపైఅభిప్రాయాలను తెలుసుకుంటున్న బిజెపి నాయకులు

## పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయం సన్న బియ్యం పంపిణీ



నాగనూలు లక్ష్మమ్మ కుటుంబ సభ్యులతో జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. సన్నబియ్యం పంపిణీతో పేదవారి కళ్ళలో ఆనందాన్ని స్వయంగా చూశానని జిల్లా కలెక్టర్ తెలిపారు. సన్నబియ్యం నాగనూలు లక్ష్మమ్మ లబ్దిదారుని ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని, సంతృప్తి ఇచ్చిందన్నారు. జిల్లాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని చౌక ధరల దుకాణాలకు సన్నబియ్యం స్టాకు చేరినట్లు తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో కలెక్టర్ ఇతర అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కారుకొండ అంబేద్కర్ విగ్రహావిష్కరణ వాయిదా

**నవాబుపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** కారుకొండ గ్రామంలో జరుగు అంబేద్కర్ విగ్రహావిష్కరణ వాయిదా వేసినట్టు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు అంబేద్కర్ సంఘ యువ నాయకులు తెలిపారు. ప్రపంచ మేధావి అయినటువంటి డా. బి.ఆర్ అంబేద్కర్‌ను ఒకే వర్గానికి చెందే విధంగా కార్యక్రమానికి పూనుకున్నందుకు ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీలు సబ్బండ వర్గాలు ఆవేదనతో అంబేద్కరును ఒక మాల కులానికి అంకితం చేస్తూ కరపత్రం మాల సోదరులు విడుదల చేయడం జరిగింది. కరపత్రాన్ని సవరించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలను కలుపుకొని కరపత్రం రిలీజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు అని ప్రపంచమేచెప్తుంది. మాలలు తీసిన కరపత్రంలో ఏ ఒక్క వర్గానికి సంతృప్తి లేదని భావిస్తున్నాము విగ్రవిష్కరణకు,జడ్చర్ల స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చెన్నూరు ఎమ్మెల్యే గుడిసెల వివేక్ వస్తున్నారని కరపత్రం విడుదల చేయడం జరిగింది. పై ప్రజా నాయకులకు ఈ కార్యక్రమాన్ని వాయిదా వేసుకోవాలని ఎమ్మార్పీఎస్ ప్రజాసంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు కోరుతున్నారు. ఒకవేళ ఈ కార్యక్రమానికి మీరు హాజరైతే ఒకే వర్గానికి కొమ్ము కాస్తున్నారని భావించవలసిఉంటుందనీ వారు తెలియజేశారు. వాయిదా వేసుకుంటే సబ్బండవర్గాలకు అనుకూలమని అనుకోవలసి ఉంటుంది చర్చించి అన్ని సంఘాలతో సమావేశమై చర్చించి నిర్ణయం తీసుకున్న తర్వాత మీరే వచ్చి అంబేద్కర్ విగ్రహావిష్కరణను ఆవిష్కరించవచ్చని అన్ని కుల సంఘాల నాయకులు చేస్తున్నారు మీరు ప్రజా ప్రతినిధులు కులాల మధ్య వర్గాల మధ్య గొడవ సృష్టించిన వారు కాకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాదాసు శాంతయ్య మాదిగ, తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా కార్యదర్శి మల్లెపాగ శ్రీనివాస్ మాదిగ, కోస్గి శంకర మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి లోకి రేవు యాదయ్య మాదిగ, మాదాస్ కృష్ణయ్య, మావయ్య కారుకొండ మాజీ ఎంపిటిసి మైబు మాదిగ, కొండగళ్ల బాల చెన్నయ్య మాదిగ, ఎం.చెన్నయ్య, ఎం.చంద్రయ్య, ఎం. లింగం, టి.రమేష్, కె.రాజు, సురేష్,రాములు,వెంకటయ్య, మహేష్, రాజు మండల నాయకులతో పాటు గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## గుట్టుగా అక్రమ ఇసుక రవాణా?

### ■ అధికారుల అండదండలతోనే సాగుతుందంటున్న ప్రజలు

**నవాబుపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ ఆదేశాలు ఆచరణలో ఉన్న ప్పటికీ, అక్రమ ఫిల్టర్స్ ఇసుక దందా వ్యాపారులు గుట్టు రట్టు కాకుండా ఇసుక దందా వ్యాపారం చేసుకుంటున్నారని, ఇదంతా అధికార యంత్రాంగం అండ దండలతోనే సాగుతోందని గ్రామీణ వాసులు చెప్పకనే చెబుతున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో యదేచ్ఛగా రాత్రి 12 గం.ల తర్వాత ఇసుక మట్టిని నింపుకొని నంబర్ ప్లేట్లు లేకుండా ఒకే లైట్‌తో ఇసుక టిప్పర్లు ట్రాక్టర్లు నడుపుతూ ఉదండాపూర్‌రిజర్వాయర్ రిజర్వాయర్ డ్యాంలోఫిల్టర్ చేసుకొని చుట్టుపక్కల గ్రామాలకు అక్రమ ఫిల్టర్ ఇసుక సరఫరా జరుగుతూనే ఉంది. ప్రభుత్వ యంత్రాంగం ఆదేశాలను బేఖాతరు చేస్తూ అక్రమ ఫిల్టర్ ఇసుక దందా వ్యాపారులు రాత్రి వేళల్లో వాళ్ళ పని వాళ్ళ అధికారుల కనుసన్నల్లో వ్యాపారం సాగిస్తున్నారని తెలుస్తుంది. అధికారుల నిర్లక్ష్యమా లేక వ్యాపారులధన దాహమా ఈ అక్రమ ఇసుక రవాణను అధికారులు ఎందుకు కట్టడి చేయలేకపో తున్నారో అర్థం కావడం లేదు. సమయానికి అధికారులకు కాల్ చేసి సమాచారం అందించినా స్పందించడం లేదని వార్తలు వినిపిస్తున్నాయి. మరి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## భారత రాజ్యాంగం-సామాజిక నాయం పై సెమినార్



**జడ్చర్ల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** ఎంవిఎస్ కళాశాల మహబూబ్‌నగర్‌లో జరిగిన భారత రాజ్యాంగం సామాజిక న్యాయం పై సెమినార్‌కు హాజరైన బిఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుకన్య. భారత రాజ్యాంగం సామాజిక న్యాయం అనే అంశంపై విస్తృత ఉపన్యాసం జరిగింది. ఈ సమావేశానికి వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ డా.కె పద్మావతి, డా.రాజేంద్రప్రసాద్, ప్రధాన వక్త ఎల్.రాములు పాల్గొని సభలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో యూజి, పిజి కన్సలర్లు, ఉమ్మడి జిల్లాలో ఉన్న విశ్వావిద్యాలయం విద్యార్థులు పాల్గొన్నారు.

## భీమ్ దీక్ష ముగింపు సభను విజయవంతం చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న దుబ్బ నాగేష్

**కల్వకుర్తి, ఏప్రిల్12 ప్రభాతవార్త:** స్వేరో ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి చౌరస్తాలో నిర్వహించనున్న భీమ్ దీక్ష ముగింపు సభను విజయవంతం చేయాలని స్వేరో సీనియర్ నాయకులు దుబ్బ నాగేష్, జంగిలి నిరంజన్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం కల్వకుర్తి, వెల్దండ, చారకొండ మండల కేంద్రాల్లో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జ్ఞాన సమాజనిర్మాణమే లక్ష్యంగానిరంతరం శ్రమిస్తున్నారన్నారు. స్వేరోయిజం విశ్వవ్యాప్తం కానుందని అన్నారు. మహనీయుల ఆశయ సాధనే లక్ష్యంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిరంతరం పనిచేస్తున్నారని వారు సందర్భంగా పేర్కొన్నారు. తలకొండపల్లి చౌరస్తాలో జరిగే బయవిమోచన దినాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాజు, అశోక్, శివ, ప్రభాకర్, రవి, మహేష్ తదితరులున్నారు.

## భక్తులకు అన్నప్రసాద వితరణ

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ పట్టణంలోని పాత పాలమూరు వార్డు నెంబర్ 23లో కొలువైన శ్రీశ్రీశ్రీ శివ రామాంజనేయ స్వామి దేవాలయం నందు హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా భక్తులకు అన్న ప్రసాద వితరణను మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంగారి భరత్ కుమార్, రవి,ముక్రం, షకీల్, అశ్విని జైనీత తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



హనుమాన్ శోభయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు

### ■ కన్నుల పండుగగా హనుమాన్ శోభాయాత్ర

**గద్వాల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ విజయోత్సవ శోభా యాత్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని హనుమంతుని విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. కొబ్బరికాయ కొట్టి శోభాయాత్ర ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆ హనుమంతుని ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం గద్వాల నియోజకవర్గం లోని ప్రజలందరూ, రైతులు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని ప్రార్థించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి మాజీ కౌన్సిలర్స్ నాగిరెడ్డి నరహరి పూడూరు కృష్ణ, నాయకులు గోవిందు, రామకృష్ణ శెట్టి, సుధాకర్, ప్రభాకర్ గౌడ్, గంట రమేష్, రామాంజనేయులు, కొత్త గణేష్, నర్సింహులు, ప్రవీణ్, హిందూ బంధువులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**హనుమాన్ శోభయాత్రలో పాల్గొన్న మాజీ జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య, కేశవ్ :** హనుమాన్ జయంతి ఉత్సవాలు గద్వాల జిల్లా కేంద్రంలో వైభవంగా నిర్వహించారు. హనుమాన్ నామ స్మరణతో గద్వాల పట్టణ పుర వీధులు మార్మోగాయి. పట్టణంలోని చెన్నకేశవస్వామి ఆలయం నుంచి హనుమాన్ శోభాయాత్ర నిర్వహించిన యాత్రలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత తిరుపతయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్.కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి భారీ హనుమాన్ విగ్రహ ఊరేగిస్తూ ర్యాలీ పాల్గొన్నారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై హనుమాన్ భారీ విగ్రహాన్ని ఏర్పాటు ర్యాలీలో యువత హనుమాన్ జెండాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, అయా మండల సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

**చిన్న చింతకుంట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** అభయ ప్రదాత, ధైర్య సాహసాలకు ప్రతీకగా నిలిచే శ్రీ హనుమంతుడి జయంతి సందర్భంగా శనివారం ఊరూరా శ్రీ హనుమంతుని శోభాయాత్రలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండల కేంద్రంలో బస్టాండ్ కూడలిలో వెలిసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యువకులు



శోభయాత్రలో గ్రామ ప్రజలు



హనుమంతుని శోభాయాత్రలో..

కాషాయ జెండాలను చేతబూని శ్రీ హనుమంతుని శోభాయాత్ర కొనసాగింది. మండలంలోని ఆయా గ్రామాలలో శ్రీ హనుమంతుని జయంతి సందర్భంగా స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. యువకులు జైశ్రీరామ్ ..జై హనుమాన్ నామస్మరణతో శోభయాత్రలు దద్దరిల్లాయి. భక్తులకు అన్నదానం చేశారు. శ్రీ హనుమంతుని జయంతి సందర్భంగా గ్రామాలలో పండుగ వాతావరణం కనిపించింది.

**జడ్చర్ల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** జడ్చర్ల మండల కేంద్రంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాల్లో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జైశ్రీరామ్ నామాలతో జపం చేశారు. జడ్చర్ల పట్టణం శనివారం పారిశ్రామిక వాడలో హనుమాన్ జయంతి సందర్భంగా హనుమంతుడుకి శివుడికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు హనుమంతుడికి భక్తి పాటలు భజన కీర్తనలు మారుమోగించారు. శ్రీరామ నామముతో ఆలయ పరిసరాలు మారు మోగాయి.

క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో .. జడ్చర్ల లోనీ క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో 13వ వార్డ్ కౌన్సిలర్ నందకిషోర్ గౌడ్ క్రాంతి యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**నవాబుపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గ్రామాలలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు భక్తులు భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి అన్ని హనుమాన్ మందిరంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ మందిరం వద్ద అన్నదానం నిర్వహించారు. కోచూరు, చౌదూరు, నవాబుపేట, దొడ్డిపల్లి, కొండాపూర్,రుద్రారం గ్రామాలఆలయాల దగ్గర యువకులు భక్తిశ్రద్ధలతో తీర్థ ప్రసాదాలను స్వీకరించి వీర హనుమాన్, హనుమాన్ మందిరంతో పాటు ఆయా మందిరాల వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ పెద్దలు గ్రామ ప్రజా ప్రతినిధులు యువకులు పాల్గొని హనుమాన్ జయంతి శోభాయాత్రనుయువకులు ర్యాలీలతో జై భజరంగబలి నినాదాలతో కాలనీ రోడ్లు కాషాయ మాయమై కనిపించాయి. ఈ కార్యక్రమంలో



హనుమాన్ శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

గ్రామ ప్రజా ప్రతినిధులు నాయకులు యువకులు పాల్గొన్నారు.

పెబ్బేరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : పెబ్బేరు మున్సిపాలిటీలో 6 వార్డు నందుగల అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా, అభిషేకాలు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ సాయంత్రం శోభయాత్రలో భాగంగా భజనలు, మహిళల కోలాటం పట్టణ పూర్వీకుల గణంగార్యాలీ నిర్వహించి ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఆ గ్రామ ప్రజలు జరపడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెంటపల్లె పురుషోత్తం రెడ్డి అతిథిగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో హనుమాన్ దేవాలయం లేని గ్రామము లేదు పట్టణం లేదు వార్డు లేదు దీనికి కారణం రామభక్తుడైన ఆంజనేయస్వామి భక్తుడే కాక రామకార్యాన్ని చక్కదిద్దిన విశిష్ట సేవకుడిగా భారతీయులంతా హిందువులంతా అనునిత్యం మనసులో స్మరణ చేస్తుంటారు. ఏ కార్యము తలపెట్టిన, హిందువులందరూ ఆంజనేయస్వామిని మనసులో తలుచుకుని సంకల్పంతో ముందుకెళ్లే ఆచరణ ఉన్నది. అదేవిధంగా ప్రతి గ్రామంలో ప్రజలందరూ చిత్తశుద్ధితో కొలుస్తుంటారు. కలియుగంలో రామ భక్తునిగా, భక్త రక్షణ గా ఆంజనేయ స్వామికి విశిష్ట ఆదరణ ఉన్నది. దీనిని అందరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఏర్పడ్డదని తెలియజేయడం జరిగింది. ఈ యొక్క పూజా కార్యక్రమాలు చేసిన గ్రామస్తులు అందరికీ శుభం జరగాలని ఎల్లవేళలా ఆంజనేయ స్వామి భక్తులకు మంచి జరగాలని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ నెంబర్ వేమారెడ్డి, పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు క్రాంతి నాయుడు, డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి, డిస్టిక్ కౌన్సిల్ నెంబర్ రంగస్వామి గౌడ్, సీనియర్ బిజెపి నాయకులు రామకృష్ణ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, సర్వేశ్వర్ గౌడ్, శివకుమార్ మొదలైన వారు పాలు పంచుకోవడం జరిగింది.

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా పేట మండలం జాజాపూర్ గ్రామంలో సుప్రసిద్ధి గాంచిన జెట్టి హనుమాన్ జయంతి వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా ఘనంగా జరిగాయి. 36వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈసారి భక్తులు వారీగా ఉమ్మడి రాష్ట్రం, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి భారీగా తరలి వచ్చారు. అందుకు తగ్గట్టుగానే నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ సారి రికార్డు స్థాయిలో ఏకంగా 91 మంది చిన్నారులకు కొందరు బంగారం(బెల్లం),కొందరు లడ్డు,నలుగురు చిన్నారులను నాణేలతో తులాభారం నిర్వహించి స్వామి వారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం స్వామి వారికి పంచామృతాభిషేకం,అర్చన,ఆకుల పూజా,ప్రత్యేక పూజలు చేసి విశేష అలంకరణ చేశారు. అనంతరం లోక కల్యాణం కోసం 16 మందిజంటల దంపతులతో హోమంనిర్వహించారు. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు అశేషంగా తరలివచ్చి స్వామి వారికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం బారీ ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్సై బాల్‌రాజ్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

**జిల్లా కేంద్రంలో మారుమ్రోగిన హనుమాన్ నామస్మరణ:** నారాయణపేట జిల్లా కేంద్రంలో వీర హనుమాన్ శోభాయాత్ర నేత్రపర్వంగా కొనసాగింది. బారంబావి నుంచి హనుమాన్ ఉత్సవ మూర్తిని శోభాయాత్ర నిర్వహించారు. ముందుగా హనుమాన్ ఉత్సవ మూర్తికి ప్రత్యేక పూజలను నిర్వహించి హనుమాన్ చాలీసా పారాయణం అనంతరం శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలన్నారు. మత మార్పిడిలను ఏమాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అదేవిధంగా నారాయణపేట మండలం, దామరగిద్ద మండల కేంద్రంతో పాటుఆయా గ్రామాల్లో జయంతి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో డా. రాంబాబు, డా. రాజకుమార్ రెడ్డి, గందె చంద్రకాంత్, కొండ సత్య యాదవ్, మురళి బట్టడ్,అమ్మకోళ్ల శ్రీనివాస్ రెడ్డి, అమ్మపల్లి చెన్నారెడ్డి, నందు నామాజీ, టౌన్ బిల్డర్ వెంకట్ రాములు, డా. మదన్ మోహన్ రెడ్డి, కన్న శివకుమార్, డా .మధుసూదన్ రెడ్డి, పోషల్ రాజేష్, దూస సీతారాములు, మిర్చి వెంకటయ్య, డా. ప్రసాద్ శెట్టి, కదుదాస్ ప్రవీణ్, వడ్ల శ్రావణ్, నీరటి వెంకటేష్, రవి కుమార్ గౌడ్, వెంకటేష్ గౌడ్, మణి శంకర్, శ్రీకాంత్, ఎలక్ట్రీషియన్ సందీప్,కోట్లరవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కల్వకుర్తిలో:** కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో శనివారం హనుమాన్ జయంతిని పుర స్కరించుకొని ఉదయం 5గంటల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో అర్చన,అభిషేకం కోసం బారులు తీరారు. దేవాలయ ప్రాంగణంలో శ్రీ ఆంజనేయస్వామికి లక్ష తమలపత్ర అర్చన పూజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు శ్రీసీతారామంజనేయస్వామి దేవాలయం కమిటీ సభ్యులు పూజా సామగ్రి అందించారు. గీతా పారాయణం, హనుమాన్ చాలీసా,పారాయణము చేశారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసా



చిన్నారులకు తులాభారం వేస్తున్న దృశ్యం

దాలు,భోజన ప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం5 గంటలకు భక్తులు పట్టణంలోని ప్రధాన కూడళ్ల ద్వారా బైకలకు కాషాయ జెండా కట్టి జైశ్రీరామ్, జైశ్రీఆంజనేయం అంటూ బైక్‌ర్యాలీ,ఆనంతరం ప్రత్యేకవాహనంలో అంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని పట్టణంలోనిప్రధాన కూడళ్లలో శోభయాత్ర భోజనాలు, కోళాటాలు, బాణసంచా కాలుస్తూ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.

**మహబూబ్‌నగర్‌లో:** అందరిపైనా ఆంజనేయ స్వామి కృపా కటాక్షంఉండాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు. హనుమాన్ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని అప్పన్నపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ ప్రజలం తా సుఖసంతోషాలతో ఆకాంక్షించారు.ఎంతో పురాతనమైన ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, నాయకులు గుండా మనోహర్, శివశంకర్,రామాంజనేయులు, హరిబాబు, రామకృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



హనుమంతుని శోభాయాత్రలో..



హనుమాన్ శోభయాత్రలో పాల్గొన్న మాజీ జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య, కేశవ్



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ నందకిషోర్